క్లుప్తంగా

ఎన్నిక



నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు

చంపాపేట: చంపాపేట డివిజన్ మారుతీనగర్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధుల ఎన్నిక ఆదివారం స్థానిక సంక్షేమ సంఘం భవనంలో జరిగింది. అధ్యక్షుడిగా కందుకూరి సుధాకర్‌రెడ్డి, కార్యదర్శిగా తోట కృష్ణదౌర, కోశాధికారిగా సమా శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా శివకుమార్‌ను కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పదవీ విరమణ



విజయలక్ష్మి దంపతులను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

మలక్‌పేట: పేద పిల్లల విద్యాభివృద్ధి, అభ్యున్నతికి ప్రధానోపాధ్యాయురాలు ఎం. విజయలక్ష్మి ఎంతో కృషి చేశారని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన మలక్‌పేట హెచ్‌ఎం విజయలక్ష్మి పదవీ విమరణ అభినందన సభలో ఆయన హాజరై మాట్లాడారు. డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, హెచ్‌ఎంగా నిబద్ధతతో అందించిన సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, అంజనేశ్వర్‌రావు, నరసరాజు, శ్రీవాణి, ప్రద్యుమ్నరెడ్డి పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం



నూతన సభ్యులను సత్కరిస్తున్న చంద్రమోహన్‌రెడ్డి

హస్తినాపురం: కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో సీనియర్ సిటిజన్స్ భాగస్వాములు కావాలని అగ్రికల్చర్‌కాలనీ నివాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం హస్తినాపురం డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్‌కాలనీలో నిర్వహించిన కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమాశం నిర్వహించి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా సింగిరెడ్డి నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ శాస్త్రీ, కోశాధికారి సంతోష్, ఉపాధ్యక్షుడిగా రఘునందన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా రాజశేఖర్‌రెడ్డి, సభ్యులుగా బి.కృష్ణయ్య ప్రమాణ స్వీకారం చేశారు.

మన్‌కీబాత్ వీక్షణ

అబిడ్స్: గోషామహల్ నియోజకవర్గం నలుమూలలా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ పథకాలు ఇంటింటా అందించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఉమామహేంద్ర పేర్కొన్నారు. గోషామహల్‌లో ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన మన్‌కీబాత్ కార్యక్రమాన్ని కార్యకర్తలు, నాయకులతో కలిసి వీక్షించారు.

వానొస్తే వరద..

ఆగితే బురద!

ముంపునకు గురవుతున్న కాలనీలు   బురదమయంగా రహదారులు



ఇటీవల కురిసిన వర్షానికి ఆర్‌కేపురంలోని కాలనీలో పారుతున్న వరద



అక్బర్‌బాగ్‌లోని కాలనీలో పొంగుతున్న డ్రైనేజీ

దిల్‌సుఖ్‌నగర్: తరచూ కురుస్తున్న వర్షాలతో పలు ప్రాంతాలు మునకకు గురవుతున్నాయి. వరద నీరు పారేందుకు సరైన నాలాలు లేక డ్రైనేజీలు పొంగి రోడ్లపై మురుగు ఏరులై పారుతోంది. భారీ వర్షం వచ్చిందంటే కాలనీలు, బస్తీవాసుల్లో కంటిమీద కునుకు కరవవుతోంది. ప్రతి వర్షాకాలంలో మలక్‌పేట్‌జోన్ పరిధిలోని చాలా కాలనీలు నీట మునుగుతాయి. గత మూడు దశాబ్దాలుగా ఈ సమస్యల వేధిస్తున్నా పరిష్కరించే నాథులే లేరని ఆయా ప్రాంతాల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షం వచ్చినప్పుడు టెలిఫోన్ కాలనీ, ఆర్‌కేపురం, సరినగర్, ఓల్డ్‌మలక్‌పేట్, సింగరేణికాలనీ, అక్బర్‌బాగ్, అజంపుర పరిధిలోని కాలనీల్లో మోకాళ్ల లోతు నీరు నిస్తుంది. ముంపునకు గురైనప్పుడు హడావుడిగా అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి పరామర్శించి ఫొటోలకు ఫోజులిచ్చి వెళ్లిపోతున్నారే తప్ప శాశ్వత పరిష్కారానికి చొరవ చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బురదలోనే కాలనీలు..



బురదగా మారిన బృందావన్ మేడోస్‌కాలనీ రహదారి

ఎల్‌బీనగర్: వర్షాకాలం వచ్చిందంటే ఎల్‌బీనగర్ శివారు కాలనీవాసులకు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన దుస్థితి నెలకొంటోంది. ఎప్పుడు తమ ఇళ్లలోకి వర్షం నీరు వస్తోందోనని భయాందోళనకు గురవుతుంటారు. వర్షం కురిసి ఆగిపోయినప్పుడు కాలనీల్లో సరైన రోడ్లు లేకపోవడంతో దారంతా బురదమమంగా మారుతాయి. దీంతో ఆ దారి మీదుగా నడిచేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కాలనీలవాసులు వాపోతున్నారు. వర్షం తగ్గి ఆగినా బురద సమస్య మాత్రం రోజుల తరబడి వేధిస్తోందని కాలనీవాసులు వాపోతున్నారు.

పెరుగుతున్న డెంగీ కేసులు..

కాలనీల్లో వర్షం నీరు నిలుస్తుండంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఆయా ప్రాంతాల్లో నిలిచిన నీటిని తొలగించాల్సిన మస్కూస్ బృందాలు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే అధికారుల లెక్కల ప్రకారం మూడు సర్కిళ్ల పరిధిల్లో 50కి పైగా డెంగీ కేసులు నమోదైనట్లు సమాచారం.



అయప్పకాలనీలో నిలిచిన మురుగునీరు

సినారె పాటలు సందేశాత్మకంగా ఉంటాయి



నాగేశ్వరిని సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

నాగోలు: జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి. నారాయణరెడ్డి పాటలు సందేశాత్మకంగా ఉంటాయని సినీ గాయని రూపాకుల నాగేశ్వరి అన్నారు. కొత్తపేట డివిజన్ న్యూనాగోల్ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో స్వరఝరి కల్చరల్ అసోసియేషన్ సహకారంతో డాక్టర్ సి. నారాయణరెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆదివారం సి. నారాయణరెడ్డి రాసిన పాటలతో కూడిన ఒక సంగీత విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి పాల్గొన్న నాగేశ్వరి మాట్లాడుతూ.. సి. నారాయణరెడ్డి విద్యారంగం, పాలనా పరంగా ఎన్నో పదవులు నిర్వర్తించారన్నారు. తెలుగు చలన చిత్ర రంగంలో అతను రాసిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయిని గుర్తు చేశారు. సీనియర్ సిటిజన్స్ ఫోరం మహిళలు సంజీవరాణి, కలవతే, లలిత, వసంత, భానుమతి నాగేశ్వరిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొమ్రరాజు జ్ఞానాకుమార్, నూకల ప్రభాకర్, తథా హనుమంత రావు అమరేశ్వర్ రావు, రాంగోపాల్, మల్లికార్జునుడు పాల్గొన్నారు.

డ్రైవర్లకు ముగిసిన శిక్షణ తరగతులు



డ్రైవర్లకు శిక్షణ సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

చైతన్యపురి: రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఆర్టీసీ హైదరాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ సిటీ డిపోలో ఆరురోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ముగిసింది. మోటారు వాహన చట్టాలు, చట్టపరమైన అంశాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించామని రీజనల్ మేనేజర్ సుధా పరిమళ తెలిపారు. వివిధ డిపోలకు చెందిన 144 మంది డ్రైవర్లు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ రాజశేఖర్, ట్రాఫిక్ సీఐ అశోక్, బేగంపేట టీటీఐ, డాక్టర్లు, మానసిక నిపుణులు, లీగల్ ఆఫీసర్లు, ఎంవీఐలు శిక్షణా కార్యక్రమంలో పాల్గొని డ్రైవర్లకు సూచనలు చేసి సర్టిఫికెట్లు అందజేశారన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలి

నాగోలు: విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు విజ్ఞప్తి చేశారు. నాగోలులో ఏర్పాటు సమావేశంలో ఆయన బొడ్డుపల్లి కృష్ణ, చింతకింది కుమారస్వామిలో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తయినా విద్యా వ్యవస్థకు ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థుల ఫీజు బకాయిలు ఉండటం వల్ల కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని దీంతో పైచదువులకు వెళ్లడం కష్టతరంగా మారిందన్నారు. విద్యార్థులు ఉద్యోగాలు చేయాల్సిన వారు కూడా ఉద్యోగాలు లేక రోడ్లపై తిరుగుతున్నారని గత ప్రభుత్వం బకాయిలు తీర్చలేక అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని కనీసం ఈ ప్రభుత్వమైనా నిధులు విడుదల చేస్తారనుకుంటే ఆశలు అడియాశలు చేస్తున్నారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు కళాశాల, పాఠశాలలో సీటు దొరికే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని ప్రభుత్వ కళాశాలకు గురుకుల కళాశాలకు సొంత భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

ఉచిత వైద్య శిబిరం



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న క్లబ్ ప్రతినిధులు

వనస్థలిపురం: లయన్స్ క్లబ్ వనస్థలిపురం అండ్ జేసీఐ హైదరాబాద్ ఫినిక్స్ ఆధ్వర్యంలో ఆదివారం వనస్థలిపురం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ గంప నాగేశ్వర్‌రావు ప్రారంభించారు.శిబిరంలో పాల్గొన్న వారికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే క్యాన్సర్ బాధితుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, ఉప్పల శ్రీనివాస్, కార్పొరేటర్ లచ్చిరెడ్డి, చతుర్వేది, క్లబ్ వనస్థలిపురం అధ్యక్షుడు నందకిశోర్, రవిందర్‌రెడ్డి, నరసింహులు, సువిధ, నీరజ్‌కుమార్, భాస్కర్, దూరయ్య పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

మీర్‌పేట: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని మీర్‌పేట మాజీ కార్పొరేటర్ అనిల్‌యాదవ్ పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా ఆదివారం 16వ డివిజన్ తిరుమలనగర్ కాలనీలోని హరిహర క్షేత్రం వద్ద జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ అనితతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు వారు పూల మొక్కలను అందజేశారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు అందరూ విధిగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌ఆర్ఓ సుధీర్, హరిహర క్షేత్రం దేవాలయ కమిటీ సభ్యులు డి.వాసుప్రసాద్, ఎస్.శివకుమార్, రమణరాజు, రామకృష్ణ, ప్రభు లింగం, హేమాచలం, సత్యనారాయణ, కవిత, నాగలక్ష్మీ, నివేదిత, గౌరీశ్రీ, శ్రీదేవి, కాలనీవాసులు ఉన్నారు.

మంత్రి దంపతుల ప్రత్యేక పూజలు



మంత్రి దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

చంపాపేట: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామివారిని ఆదివారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ ఈఓ లావణ్య ఆధ్వర్యంలో వివేక్ దంపతులకు పూర్ణకుంభం, వేద పండితుల మంత్రోశ్ఛరణలతో ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అంబా ప్రసాద్‌శర్మ, సంతోష్‌శర్మ, ప్రవీణ్‌శర్మ, పాలక మండలి చైర్మన్ సత్యనారాయణరెడ్డి, పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.33, వంకాయ రూ.21, బెండ రూ.40, పచ్చిమిర్చి రూ.53, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.28, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.18, క్యారెట్ రూ.40, దొండ రూ.19, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.24, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.13, సొరకాయ రూ.11, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.23, మునగ రూ.28, కందగడ్డ రూ.45, బీట్‌రూట్ రూ.28, కీర రూ.35, బీన్స్ రూ.65, క్యాప్సికమ్ రూ.55.

ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

బోనం.. వైభవం



వనస్థలిపురం శ్రీ ఎల్లమ్మదేవి ఆలయంలో బోనాల ఉత్సవంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



బోనాల ఉత్సవాల్లో దేప భాస్కర్‌రెడ్డి

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల్లోని అమ్మవారి ఆలయాలకు మహిళలు బోనాలతో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు వివిధ ఆలయాలను సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



బోనాలతో వస్తున్న భక్తులు



కొత్తపేటలో నిర్వహించిన అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా



నాగోలులో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా





చంచల్‌గూడ టుబీహెచ్‌కే డిగ్నిటీ హౌసింగ్ కాలనీలోని ముత్యాలమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న డీసీపీ చైతన్యకుమార్, బోనంతో వస్తున్న కార్పొరేటర్ అరుణ

ఘనంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



రక్తదానం చేస్తున్న అరవింద్‌రెడ్డి



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న అరవింద్‌రెడ్డి, సుధాకర్‌యాదవ్

హస్తినాపురం: ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు జక్కిడి రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పుష్పాగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడు ముద్దగౌని సుమన్‌గౌడ్ వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో నవజాత శిశుల కోసం 40 కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహారావు, సందడి సందీప్‌రెడ్డి, అనిల్ చౌదరి, మల్లేశ్, సుదాకర్‌యాదవ్, విజయభాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, శ్యామ్‌సుందర్, అనిల్‌కుమార్, యాదయ్య, నగేస్‌యాదవ్, అఖిల్‌యాదవ్, రవి, సతీష్, శివశంకర్, సాయిగౌడ్ పాల్గొన్నారు.


దుప్పట్ల పంపిణీ

వనస్థలిపురం: ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.సుధాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం వనస్థలిపురం రెడ్ వాటర్ ట్యాంక్ కూడలిలో జీహెచ్‌ఎంసీ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, అనిల్‌చౌదరి, శశిధర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, మణిదీప్, మల్లేష్‌గౌడ్, అరుణ్‌రాజ్, రాంబాబు, నితిన్ యాదవ్ పాల్గొన్నారు.

చైతన్యపురి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్‌యాదవ్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

నోట్ బుక్స్ అందజేత..

నాగోలు: ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బండ్లగూడలోని దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలో విద్యార్థులను నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతుల రాజిరెడ్డి, తూర్పాటి చిరంజీవి, సతీష్‌యాదవ్, శ్రీనివాస్ యాదవ్, విష్ణుచారి, శ్రీకాంత్, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సుధీర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న జక్కిడి రఘువీర్‌రెడ్డి

బస్తీలో పర్యటిస్తూ.. విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తూ

ప్రతి బుధవారం బస్తీబాట

చాదర్‌ఘాట్: బస్తీలు, కాలనీల్లో తలెత్తుతున్న విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రతి బుధవారం బస్తీబాట పేరుతో కిందిస్థాయి మొదలు కొని ఉన్నతస్థాయి ఉద్యోగులందరూ బృందంగా ఏర్పడి ఒక్కో వారం తమ పరిధిలోని ఒక్కో బస్తీల్లో పర్యటిస్తూ ఆయా సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపుతున్నారు. ముఖ్యంగా తుప్పు పట్టి, ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను గుర్తిస్తూ వాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

- కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను మార్చి వాటి స్థానంలో కేబుళ్లు వేయాలని నిర్ణయం తీసుకుంటున్నారు.
- మలక్‌పేట ఏడీఈ పరిధి కిందకి వచ్చే చాదర్ ఘాట్, అక్బర్‌బాగ్ సెక్షన్ల పరిధిలో ప్రతి బుధవారం ఒక్కోబస్తీలో అధికారుల బృందం పర్యటించనుంది.
- ఎస్ఈ సోమిరెడ్డి, డీఈ, ఏడీ, ఏఈలు పాటు ఆయా సెక్షన్లు పరిధిలోని లైన్‌మెన్లు, లైన్ ఇన్స్పెక్టర్లు ఫోర్‌మెన్లు ఈ బృందంలో ఉంటున్నారు.
- బిల్లులో లోపాలు ఉంటే వాటిని అక్కడికక్కడే సరి చేయడానికి యత్నిస్తూ అవసరమైన సెక్షన్ కార్యాలయానికి రావాలని సూచిస్తున్నారు.
- విద్యుత్ సమస్యలు ఎక్కువగా బస్తీల్లోనే ఉంటుండడంతో ప్రతి బుధవారం బస్తీబాట నిర్వహించాలని విద్యుత్ ఉన్నతాధికారులు ఆదేశించిన నేపథ్యంలో ఆయా సెక్షన్ పరిధిలో ఏ రోజు ఎక్కడ పర్యటించాలో స్థానిక అధికారులు ప్రణాళికలు రూపొందిచుకుంటున్నారు.
- అధికారులు సందర్శించే బస్తీకి ముందస్తుగానే సమాచారం ఉండటంతో స్థానికులు కూడా తమ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లేందకు అవకాశం ఉంటుంది.



ఇటీవల ఓల్డ్‌మలక్‌పేట గంజిలో పర్యటించిన ఎస్ఈ సోమిరెడ్డి

ప్యానెల్, స్విచ్ బోర్డులు తడవకుండా తీసుకోవాలి

చాదర్‌ఘాట్ విద్యుత్ ఏఈ కె.ప్రసాద్



చాదర్‌ఘాట్: వర్షాకాలంలో విద్యుత్‌తో జాగ్రత్తగా ఉండాలని చాదర్‌ఘాట్ ఏఈ కె.ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కిటికీ, వెంటిలేటర్ల నుంచి వర్షపునీరు ఇంట్లోకి చేరి సెల్లార్‌లోని ప్యానెల్ బోర్డులు, స్విచ్ బోర్డులు తడిస్తే ప్రమాదముందని, ప్యానెల్ బోర్డులు తడవకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి సమస్య తలెత్తితే విద్యుత్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలన్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించకుంటే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తొలగిస్తామన్నారు. విద్యుత్ సమస్యలపై 8712470630ఈ నంబర్‌ను సంప్రదించాలన్నారు.